# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.10-11-2017.**

**భక్తుడి ముసుగులో ఆలయాల్లో దేవుడి నగలు దొంగిలించే పాత నేరస్థుడు అరెస్ట్**

భక్తుడి ముసుగులో ఆలయాల్లోకి ప్రవేశించి, ఆలయ పూజారులను, అర్చకులను ఏమార్చి వారిని మాటల్లో పెట్టి దృష్టి మరల్చడం ద్వారా దేవుని విగ్రహాలకు అలంకరించిన నగలను దొంగిలించే ఈమని రాంబాబు అలియాస్ రామ్‌పవన్ అనే ఘరానా పాత నేరస్థుడిని ది.10.11.17న సిసిఎస్ పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి షుమారు రూ.3 లక్షల విలువైన 95 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

నిందితుడు రాంబాబు విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో కంకిపాడు, కృష్ణలంక, టూటౌన్, పటమట, భవానీపురం మరియు సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న ఆలయాలతో పాటు తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్, సైబరాబాద్ కమీషనరేట్‌ల పరిధిల్లో ఉన్న ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడ్డాడు. గతంలో చేసిన నేరాలకు సంబంధించి అరెస్టై జైలుకు వెళ్ళి బయటకు వచ్చిన రాంబాబు తన నేర ప్రవృత్తిని వదలకుండా తిరిగి ఆలయాల్లో భక్తుడి ముసుగులో దొంగతనాలకు పాల్పడ్డాడు.

ఈ క్రమంలో పైనిందితుడు ది.12.07.2017వ తేది కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో వేల్పూరు శ్రీ సీతారామాలయంలో దొంగతనం, ది.20.08.2017వ తేది కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో రాణీగారితోట శ్రీ కనకదుర్గ గుడిలో దొంగతనం, మరలా ది.19.09.2017వ తేది కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధి పాత పోస్టాఫీస్ రోడ్డులోని శ్రీ సిద్దేశ్వరీపీఠంలో దొంగతనం, ది.29.10.2017వ తేది టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆంబోతులవారి వీధి రామాలయంలో దొంగతనం, ది.09.09.2017వ తేది పటమట పోలీస్‌స్టేషన్ పరిధి ప్రసాదంపాడు రామాలయంలో దొంగతనం, ది.31.10.2017వ తేది భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గొల్లపూడి శ్రీ భువనేశ్వరీ అమ్మవారి గుడిలో దొంగతనం, ది.29.10.2017వ తేది సత్యన్నారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి పూర్ణానందంపేట ఆంజనేయస్వామి గుడిలో దొంగతనం, ది.17.10.2017వ తేది టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వించిపేట శ్రీ మహాలక్ష్మీ గుడిలో దొంగతనం చేసినాడు. ఈ క్రమంలో నిందితుడు విజయవాడ నగరం నందు కంకిపాడు-1, కృష్ణలంక-2, టూటౌన్-2, పటమట-1, భవానీపురం-1, సత్యన్నారాయణపురం-1 పోలీస్‌స్టేషన్‌లలో మొత్తం 8 నేరాలకు పాల్పడ్డాడు.

నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు పాత నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు పై నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి షుమారు రూ.3 లక్షల విలువ చేసే 95 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --